




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

ఆదివారం | 3 ఆగస్టు 2025

పేజీలు 8


# పరాచికాలకు పరాకాష్ట

- శివలింగ విశిష్టతకు పరాభవం
- శివయ్యతోనే ఆటలు
- ఏమైపోతారో ఎరుకనా?
- సర్వ నాశనం తప్పదంటున్న శాస్త్రాలు, పురాణాలు

తాళ్లపాక చెరువు కబ్జాదారుల పరాచికాలు పరాకాష్టకు చేరుకున్నాయి. తమ స్వార్థం కోసం చెరువులో(సర్వే నెంబర్ 1080) బుధవారం రాత్రికి రాత్రి శివలింగాన్ని పెట్టేసి పూజలు చేయడం కేవలం చెరువును కబ్జా చేయడమే కాదు, సాక్షాత్తు పరమశివుడినే అవమానించడమని శివభక్తులు విచారం వెలిబుచ్చుతున్నారు. ఈ అపవిత్రమైన పని చేసిన వారికి, చేయించిన వారికి పురాణాల్లో పలు రకాల శిక్షలు చెప్పబడ్డాయని, అవి తప్పక అమలవుతాయని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో పురాణాల్లో ఎలాంటి శిక్షలు చెప్పారో చూద్దాం. లింగ పురాణంలో శివలింగాన్ని అపవిత్రం చేసినవారికి, దాని పవిత్రతను భంగపరిచినవారికి కలిగే ఘోర పరిణామాలను వివరించారు.

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:
"యశ్చ శైవం మహాలింగం విద్వేషి దుర్మతిః? నరకే పతితో యాతి యావచ్చంద్ర దివాకరౌ?"

మిగతా 2లో




## కాల భైరవుడు కలుగజేసుకుంటాడు

శివుని సహనాన్ని పరీక్షిస్తే బ్రహ్మ ఐదో తలను కేవలం గోటితో గిల్లేసిన కాల భైరవుడు కలుగజేసుకుంటాడు. కాశీ క్షేత్ర పాలకుడైన ఆయన కాల స్వరూపం. ఆయన ధాటికి బ్రహ్మదేవుడంతటోడు భయపడి అమ్మవారి నాలుగు చేతుల కింద నాలుగు తలలు పెట్టి భైరవుని బారి నుంచి తప్పించుకుంటాడు(చాగంటి కోటేశ్వరరావు గారి ప్రవచనం వినండి). కాలభైరవుడు నూటికి నూరు శాతం ధర్మపక్షపాతి. ఎటువంటి పరిస్థితుల్లోనూ దుర్మార్గాన్ని సపోర్టు చేయడు. దీనికి ఉదాహరణగా పురాణాల్లో ఉన్న శని భగవానుని కథను చెప్పుకోవచ్చు. స్వతహాగా గొప్ప పండితుడైన రావణబ్రహ్మ (రావణాసురుడు) తనకు కొడుకు ఇంద్రజిత్తు పుట్టే సమయంలో ఏ గ్రహం ఎక్కడుంటే తన కొడుక్కి ఎదురుండదో లెక్కలేసి నవ గ్రహాలను ఆయా స్థానాల్లోనే ఉండాలని శాసిస్తాడు. అప్పటికే ఆయన ఆధీనంలో ఉన్న నవ గ్రహాలు అదే రీతిలో నిలబడతాయి. ఒక్క శని భగవానుడు మాత్రం రావణాసురుని

మిగతా 2లో

### అధునాతన సౌకర్యాలతో కూడిన

# జీకే నేచర్ వ్యాలీ నేడు ప్రారంభం

- 45 ఎకరాల విస్తీర్ణంలో ఆహ్లాదకరమైన వెంచర్
- ఘనమైన ఏర్పాట్లు చేసిన వెంచర్ యాజమాన్యం
- ప్రారంభోత్సవానికి హాజరుకానున్న రాజకీయ, పారిశ్రామిక ప్రముఖులు

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లె – పుంగనూరు జాతీయ రహదారికి ప్రక్కన నూతనంగా ఏర్పాటుచేసిన నేచర్ వ్యాలీ (జీకే నేచర్ వ్యాలీ) ఆహ్లాదకర ప్రదేశంలో 45 ఎకరాల విస్తీర్ణంలో అద్భుతంగా ఉంది.నేడు ఈ నేచర్ ర్యాలీని బ్రహ్మాండంగా ప్రారంభించేందుకు వెంచర్ నిర్వాహకులు ఘనమైన ఏర్పాట్లు చేశారు.

మిగతా 2లో








# ఇది రైతు ప్రభుత్వం

- అన్నదాత సుఖీభవతో వ్యవసాయానికి సాయం
- రైతును రాజును చెయ్యడమే కూటమి ప్రభుత్వాల లక్ష్యం
- ఘనంగా తాళ్ళపాకలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కార్యక్రమం
- హాజరైన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు, రాష్ట్ర ఖాధీ కార్పొరేషన్ చైర్మన్ కేకే చౌదరి. రాజంపేట అబ్జర్వర్ భీమిలినేని చిట్టిబాబు.

3లో



# పరాచికాలకు పరాకాష్ట

(మొదటి పేజీ తరువాయి)(ఏదుర్మార్గుడైతే శివలింగాన్ని ద్వేషిస్తాడో, అగౌరవపరుస్తాడో, సూర్యచంద్రులు ఉన్నంత కాలం నరకంలో ఉంటాడు.)

"యస్యాంగం లింగముక్తం హి నమామి శివం శివం? సః మాతాపితృఘాతి స్యాత్ నరకం యాతి నిశ్చితమ్?"

(శివలింగాన్ని అవమానించినవాడు, కన్న తల్లిదండ్రులను చంపిన పాపం పొందుతాడు. వారికి నరకం తప్పదు.)

**శివలింగంతో ఆటలాడినవాళ్లకు శాస్త్రాలు చెబుతున్న ప్రత్యేక శిక్షలు ఇలా ఉన్నాయి.**

**సంపద నాశనం:** శివలింగాన్ని అపవిత్రం చేసి, అక్రమంగా సంపాదించిన సంపద నిలవదు. వ్యాపారాలు దెబ్బతిని, వారి జీవితాలు అగాథంలోకి పడిపోతాయి.

"శ్రీలింగం యః ప్రయాతి యః యః ద్విషేషం కరోతి? సః దుష్కృతం యాతి నరకం గచ్ఛతి నిరంతరమ్?"

(శివలింగాన్ని అపవిత్రం చేసినవాడు, శివుని ద్వేషించినవాడు నిరంతరంగా నరకంలో ఉంటాడు.)

**అకాల మృత్యువు:** శివ ద్రోహం అనేది క్షమించరాని నేరం. స్వార్థ ప్రయోజనాల కోసం దైవాన్ని అగౌరవపరిచినవారికి, శివలింగాన్ని అపవిత్రం చేసినవారికి అకాల మృత్యువు తప్పదని పురాణాలు ఘోషిస్తున్నాయి. వారికి మనశ్శాంతి కరువై, నిరంతరం భయంతో బతుకుతారు. వారికి కలిగే దుర్భర పరిస్థితిని స్కంధ పురాణం ఇలా చెబుతోంది.

"న యోగః తస్య యోగేన న విద్యా నైవ విక్రమః? శివలింగం అవమన్యంతు తస్యాంతం మరణం ధ్రువం?"

(శివలింగాన్ని అవమానించినవానికి యోగం, విద్య, వీర్యము ఏవీ ఉండవు. అతడికి అకాల మరణం తప్పదు.)

**కుటుంబ వినాశనం:** శివునితో ఆటలాడిన వారి కుటుంబం మొత్తం అపకీర్తి పాలవుతుంది. వారి తరతరాలు కూడా శివుని ఆగ్రహానికి గురవుతాయి. ఈ విషయాన్ని శివ మహా పురాణం ఇలా స్పష్టం చేస్తుంది.

"కుటుంబం తస్య నశ్యేత పత్నీ పుత్రాశ్చ నశ్యంతి, శివ ద్రోహిణః యస్య వంశో న తిష్ఠేత్ భూమౌ"

(ఏ శివ ద్రోహి కుటుంబమైతే శివుని పట్ల అపరాధం చేస్తారో, వారి భార్యాబిడ్డలతో సహా వారి కుటుంబం సర్వనాశనం అవుతుంది. వారి వంశం భూమిపై నిలబడదు)

**ఆ శివలింగాన్ని ఏం చేయాలి? :** తగిన శాస్త్రోక్త ప్రమాణాలు లేకుండా తమ స్వార్థ ప్రయోజనాల కోసం శివలింగాన్ని తెచ్చి చెరువులో పెట్టడం దైవతత్వాన్ని వినాశనానికి గురిచేసే పాపకర్మ అని, దాని పర్య వసానాలు చాలా ఘోరంగా ఉంటాయని పండితులు చెబుతున్నారు. ఈ అపరాధం వల్ల శివలింగం పెట్టినవారికి, పెట్టించినవారికే కాకుండా ఆ ప్రాంతానికి కూడా ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడం అధికారుల కర్తవ్యంగా తయారైంది. అపవిత్రంగా, అశాస్త్రీయంగా ప్రతిష్ఠించిన ఆ శివలింగాన్ని భక్తిభావనతో వెంటనే తొలగించాలి. అది దైవ ప్రతిష్ఠాపన కాదని, కేవలం ఒక కుట్రలో భాగమేనని భావించాలి. ఈ పరిస్థితిని పరిష్కరించే విధానం గురించి శివ మహా పురాణంలో ఒక సందర్భంలో ఇలా వివరించబడింది.

"యది లింగం అప్రతిష్ఠాయాం పాపకర్మాసు స్థాపితం? తస్య శాంతిం విదధ్యాత్తు సర్వదోషానివృత్తయే?"

(ఏ శివలింగం అయితే అప్రతిష్ఠంగా, పాప కార్యాల కోసం స్థాపించబడిందో, దాని శాంతికోసం అన్ని దోషాలు నివృత్తి అయ్యే వరకు పరిహార క్రియలు చేయాలి.)

అందువల్ల, శివలింగాన్ని తొలగించే ముందు వేద పండితుల సలహాతో శాస్త్రోక్తంగా పరిహార క్రియలు చేయిస్తే ఇంకా మంచిది. పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఆ శివలింగాన్ని మరొక పవిత్ర స్థలానికి తరలించగలిగితే మేలు. అప్పుడు శివుని కోపం శాంతించి, ఆ ప్రాంతానికి ఎలాంటి నష్టం కలగకుండా ఉంటుంది. ఈ విధంగా చేసిన అపరాధానికి శిక్షల నుంచి కొంతైనా రక్షణ లభిస్తుంది.

**బాధ్యులు ఎలా శిక్షించబడతారు :** శివలింగాన్ని అపవిత్రం చేసే ఇలాంటి చర్యలను అడ్డుకోవాల్సిన బాధ్యత ఉండి కూడా నిర్లక్ష్యం వహించేవారు, ఈ తతంగానికి సహకరించేవారు దైవికంగా కూడా శిక్షలకు గురవుతారని పురాణాలు, ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి.

**శివ పురాణం :** (కోటరుద్ర సంహిత, అధ్యాయం 14)

"శివ కార్యం నిరోధయేత్ యః మౌనం తిష్ఠతి తత్ క్షణాత్, నరకేషు మహా ఘోరేషు పతితో యాతి దుర్మతిః"

(శివుని కార్యానికి ఆటంకం కలిగించేవాడు లేదా మౌనంగా ఉండేవాడు, ఆ దుర్బుద్ధితో భయంకరమైన నరకాల్లో పడిపోతాడు.)

**లింగ పురాణం :** "అధర్మం కుర్వతాం యత్ర రాజానః నైవ దండయేయుః, తత్ర ప్రజాః దుఃఖితాః నశ్యంతి" (ఎక్కడైతే అధర్మాన్ని ఆచరించే వారిని రాజులు (పాలకులు) శిక్షించరో, అక్కడ ప్రజలు దుఃఖంతో నాశనమవుతారు. ఇది పాలకులు, అధికారుల కర్తవ్యాన్ని స్పష్టంగా వివరిస్తుంది. బాధ్యత గలవారు అధర్మాన్ని అరికట్టకపోతే, మొత్తం ప్రాంతానికి దుష్పరిణామాలు తప్పవని దీని అర్థం.

**చట్టపరమైన శిక్షలు:** తాళ్లపాక చెరువులో శివలింగాన్ని ప్రతిష్ఠించడం అనేది కేవలం మతపరమైన అంశం మాత్రమే కాదు, చట్టపరంగా కూడా పలు నేరాలుగా పరిగణించవచ్చు. ఈ చర్యకు బాధ్యులైనవారు, గ్రామ పెద్దలు, అధికారులు ఈ క్రింది చట్టాల కింద శిక్షార్హులు కావచ్చు.

**భారత శిక్షా స్మృతి (Indian Penal Code - IPC)సెక్షన్ 295:** "ఏదైనా వర్గానికి చెందిన మతాన్ని అవమానించే ఉద్దేశంతో లేదా ఆ వర్గం యొక్క మతపరమైన భావాలను గాయపరిచే ఉద్దేశంతో ఏదైనా పూజల స్థలాన్ని లేదా పూజింపబడే వస్తువును ధ్వంసం చేయడం, అపవిత్రం చేయడం". ఈ నేరం కింద రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చు. ఈ కేసులో శివలింగాన్ని స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించడం ద్వారా మతపరమైన భావాలను అవమానించినట్లవుతుంది.

**సెక్షన్ 447:** "నేరపూరిత అతిక్రమణ (Criminal Trespass%)". ప్రభుత్వ స్థలమైన చెరువులో అనుమతి లేకుండా ప్రవేశించి నిర్మాణాన్ని చేపట్టడం ఈ సెక్షన్ కిందకు వస్తుంది. దీనికి మూడు నెలల వరకు జైలు శిక్ష లేదా రూ.500 వరకు జరిమానా లేదా రెండూ విధించవచ్చు.

సెక్షన్ 120B: "నేరపూరిత కుట్ర (Criminal Conspiracy)". ఈ చర్య వెనుక కుట్ర ఉన్నట్లు తేలితే, ఈ సెక్షన్ కింద శిక్షార్హులవుతారు. కుట్ర చేసిన నేరానికి విధించే శిక్ష ఈ సెక్షన్ కింద కూడా వర్తిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ చట్టం - 1957 కింద ప్రభుత్వ నీటి వనరులను ఆక్రమించడం, వాటిని అక్రమంగా ఉపయోగించడం నేరం. చెరువు అనేది నీటి వనరు కాబట్టి, దానిని కబ్జా చేయడానికి ప్రయత్నించడం ఈ చట్టం కింద తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది.

**ప్రభుత్వ అధికారులకు వర్తించే చట్టాలు**

సెక్షన్ 166 (IPC): "ప్రభుత్వ సేవకుడు చట్టానికి వ్యతిరేకంగా విధులు నిర్వర్తించడం". తమ విధులను నిర్వర్తించడంలో విఫలమైన అధికారులు ఈ సెక్షన్ కింద శిక్షార్హులవుతారు.

సెక్షన్ 409 (IPC): "ప్రభుత్వ సేవకుడు విశ్వాస ఘాతుకానికి పాల్పడటం". ప్రజల విశ్వాసాన్ని దుర్వినియోగం చేస్తూ, అక్రమ కార్యకలాపాలకు సహకరించిన అధికారులు ఈ నేరం కింద శిక్షార్హులవుతారు. దీనికి జీవిత ఖైదు లేదా పది సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధించవచ్చు.

## కాల భైరవుడు కలుగజేసుకుంటాడు

(మొదటి పేజీ తరువాయి)కొడుకు భూమి మీద పడే సమయానికి తన స్థానం మార్చుకుని రావణాసురుని లక్ష్యాన్ని దెబ్బతీస్తాడు. ఆగ్రహించిన రావణుడు శని భగవానుని కాలు విరగ్గొడతాడు. అందువల్లే ఆయన అన్ని గ్రహాలకన్నా చాలా నెమ్మదిగా సంచరిస్తూ ఉంటాడు. తండ్రి సూర్య భగవానుడు సైతం మిన్నకుండిపోయినా కుమారుడైన శని భగవానుడు మాత్రం రావణుడిని ఏమాత్రం లెక్క చేయకుండా సమయం చూసి స్థానం మార్చుకున్నాడు. కారణం ఆయన శిష్యరికం చేసింది కాల భైరవ స్వామి దగ్గర.

"పాపకృత్తాం పతితానాం
న శివః క్షమతే సదా
భైరవః త్రసతి తతః
దహనాయ కృతనిశ్చయః?"

(శివుడు పాపాల మీద మౌనంగా ఉంటాడు. కానీ కాల భైరవుడు పాపాన్ని గమనిస్తాడు. శిక్షించాలన్న సంకల్పం వచ్చిందంటే దాన్ని ఏ శక్తీ ఆపలేరు.)

# అధునాతన సౌకర్యాలతో కూడిన జీకే నేచర్ వ్యాలీ నేడు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)సాధారణంగా ఎక్కడైనా వెంచర్‌వేస్తే అక్కడ ఉన్న చెట్లు తొలగించి, రోడ్లు వేసి ప్లాట్లు వేయడం జరుగుతుంది.కానీ నేచర్ వ్యాలీలో ఉన్న చెట్లను తొలగించకుండా ప్లాట్లు వేశారు.ఒక్కో ప్లాటును సుమారు ఐదు కుంటలుగా విభజించి కొనుగోలుదారులకు అందు బాటులో ఉంచారు.పుంగనూరు జాతీయ రహదారి నుండి 50 అడుగుల రహదారిని ఏర్పాటు చేశారు.వెంచర్ చుట్టూ ఎత్తయిన ప్రహరీ గోడను ఏర్పాటు చేశారు.వెంచర్లో విశాలమైన సీసీ రోడ్లు వేశారు.సుమారు రెండు సంవత్సరాలుగా ఇక్కడ 45 ఎకరాల భూమిని కొను గోలు చేసి ఎంతో సుందరీకరణంగా,అన్ని హంగులతో రోడ్లు వేసి కొనుగోలుదారులకు అమ్మేందుకు ప్లాట్లను సిద్ధం చేశారు.ఆదివారం నేచర్ వ్యాలీ యాజమాన్యం పెద్ద ఎత్తున లాంచింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, రాజ కీయ నాయకులు,ఉద్యోగస్తులు హాజరు కానున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లును భారీగా సమకూర్చుతున్నారు. ఇప్పటికే ఈ వెంచర్లో 40 మందికిపైగా ప్లాట్లను కొనుగోలు చేసినట్లు యాజమాన్యం వెల్లడించారు.



**నేచర్ వ్యాలీలో ఉన్న అద్భుత సౌకర్యాలు**

పుంగనూరు రోడ్డుకు అతి సమీపంలో ఉన్న నేచర్ వ్యాలీలో పలు సౌకర్యాలు ఉన్నాయి. ముఖ్యంగా జాతీయ రహదారి ప్రారంభం నుండి 50 అడుగుల రోడ్లు రెండు వైపులా ఉన్నాయి.వెంచరులోకి ప్రారంభం కాగానే సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసి, ముఖ ద్వారాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించారు. ముఖద్వారం నుండి ప్లాట్లు ఉన్న ప్రతిచోటకు విశాలమైన సీసీ రోడ్లను ఏర్పాటు చేశారు. రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి లైటింగ్ కల్పించారు.వెంచర్ లో ఉన్న మామిడి,అల్లనేరేడు,జామ,చింత,అర్కిలి ఫామ్,కానుగ చెట్లుతో పాటు పలు రకాల మొక్కలు,పూలచెట్లు ఉన్నాయి.సుమారు 5 కుంటల స్థలాల్లో ప్లాట్లను అందుబాటులోకి ఉంచారు.ఈ స్థలంలో రెండు కుంటల్లో మాత్రమే నివాస గృహం,ఫామ్ హౌస్,గెస్ట్ హౌస్ వంటి గృహాలను నిర్మించుకునే విధంగా నిర్ణయించారు.గృహాన్ని నిర్మించు కున్న తర్వాత మిగిలి ఉన్న చెట్లను తొలగించ చకుండా ఉండేలా చర్యలు తీసుకున్నారు. మిగిలిన మూడు కుంటల స్థలంలో వారికి నచ్చిన విధంగా పూల తోటలు,గార్డెన్,వాకింగ్ ర్యాక్, చిన్నపిల్లలు ఆడుకునే ఆటో వస్తువులు, జిమ్ చేసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇక్కడ స్విమ్మింగ్ పూల్, క్రీడా మైదానం, క్యాంప్ ఫైర్,పిల్లల ఆట స్థలం, లేక్ బోటింగ్, మినీ బార్,క్లబ్,వాటర్ బాడీ, పార్క్, టెంపుల్, ఇంటర్నేషనల్ స్కూల్, కమ్యూనిటీ హాల్, హాస్పిటల్ వంటి సౌకర్యాలను అందు బాటు లోకి తెచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మరో ఏడాదిలోనే వెంచర్లో అన్ని ప్లాట్లను అమ్మివేసి పలు సౌకర్యాలను కల్పించనున్నారు.

**బెంగళూరు,చెన్నై,హైదరాబాద్ నగరాల తరహాలో నేచర్ వ్యాలీ**

**వెంచర్ పార్టనర్, టి.కృష్ణప్ప నాయుడు (టికేఎన్ )**

మా నేచర్ వ్యాలీని చూస్తే ఎక్కడ ఈ విధమైన వెంచర్ చూడలేదని చర్చకు వస్తుంది.పచ్చని చెట్లు,చల్లటి గాలి, కంటికి కనిపించే కొండలు,గుట్టలు మా నేచర్ వ్యాలీకి అతి సమీపంలో ఉన్నాయి. బెంగళూరు, చెన్నై,హైదరాబాద్ నగరాల్లో కూడా ఇలాంటి ప్రకృతి సోయగాలు కనిపించవు.వ్యవసాయ పొలాల మధ్యన వెంచరుని అభివృద్ధి చేశా ము. ఒక ప్రత్యేకంగా చెట్ల మధ్యనే నివాస గృహం,సౌండ్ పొల్యూషనుకు దూరంగా, ఆహ్లాదకరమైన ప్రదేశంలో మేము వెంచర్ ను అందుబాటులోకి తెచ్చాం.

**నేచర్ వ్యాలీ అద్భుతమైన వెంచర్,ఒక్కసారి నేచర్ వ్యాలీకి రండి**

**గోపాల్ రెడ్డి,వెంచర్ యజమాని,**

నేను బెంగళూరు లాంటి మహానగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాను.నాకు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎన్నో ఏళ్ల అనుభవం ఉంది.అక్కడ వెంచర్ అనేది ఒకరకంగా ఉంటుంది.అయితే నేచర్ వ్యాలీ ప్రత్యేకమైన వెంచర్.ఒక్కసారి పుంగనూరు రోడ్డులోని అతి సమీపంలో ఉన్న నేచర్ వ్యాలీని సందర్శించి,నచ్చితే ఇక్కడ ప్లాటును కొనుగోలు చేయాలన్నారు.పట్టణాల్లో రోజు రోజుకీ ట్రాఫిక్ పెరిగిపోతుంది. కాలుష్యం, సౌండ్,ఇరుకైన సందుల్లో నివాసం ఉండేవారు అనారోగ్యాలకు గురవుతున్నారు.ఎలాంటి ట్రాఫిక్,శబ్ద కాలుష్యం లేకుండా పచ్చని చెట్ల మధ్యన వెంచరును అందుబాటులోకి తెచ్చాము.ఇప్పుడున్న ధరలను పక్కన పెట్టి కొనుగోలుదారునికి ఇబ్బంది లేకుండా రేటును తగ్గించి స్థలాలను అమ్ముతున్నాము. ఈ అవకాశాన్ని మదనపల్లి నియోజకవర్గం మరియు అన్నమయ్య జిల్లా ప్లాట్స్ కొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలి

-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి,మేజర్ న్యూస్:** ఎస్టి కాంపోనెంటును వినియోగించుకొని గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం రాయ చోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన జిల్లాస్థాయి షెడ్యూల్డ్ ట్రైబ్ కాంపోనెంట్ (ఎస్టీ సబ్ ప్లాన్) కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్టి సంక్షేమ శాఖ అధికారి తేజస్విని, అన్నమయ్య జిల్లాకు సంబంధించి ఎస్టి కాంపోనెంట్ లో హౌసింగ్ పంచాయతీరాజ్ తదితర శాఖలకు కేటాయించిన బడ్జెట్ పై జిల్లా కలెక్టర్ కు మరియు కమిటీ సభ్యులకు వివిధ అంశాలను వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి బడ్జెట్లో 5.53 శాతం ఎస్టి కాంపోనెంట్ కింద కేటాయించిందని అన్నమయ్య జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి ఇదే శాతంలో కేటాయించబడిందన్నారు. ఎస్టి కాంపోనెంటులో వివిధ శాఖలకు కేటాయించిన బడ్జెట్ ను వినియోగించుకొని గిరిజనుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నమండెంలో ఘనంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమం

**చిన్నమండెం మేజర్ న్యూస్:** చిన్నమండెం మండల సచివాలయం వద్ద అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని గౌరవ కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండేపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి వ్యవసాయ సంచాలకులు శివ నారాయణ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట మోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.14,000 మరియు కేంద్ర ప్రభుత్వం యోజన ద్వారా రూ.6,000 కలిపి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఇందులో మొదటి విడతగా రూ.7,000 పంపిణీ జరగనుందని పేర్కొన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయంపై ప్రసంగిస్తూ, ఇది తక్కువ ఖర్చుతో కూడిన స్థిరమైన వ్యవసాయ విధానమని, ఇది భూమి ఆరోగ్యం, నీటి సంరక్షణ, పంటల నాణ్యత, రైతుల ఆదాయం, ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలుగా ఉంటుందని వివరించారు. జీవామృతం, ఘన జీవామృతం, మల్చింగ్, వంటి ప్రకృతి వ్యవసాయ విధానాల వలన నాణ్యమైన ఆహార ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయాలని మరియు వాటిని వినియోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో లత, అగ్రికల్చర్ ఆఫీసర్ గీత ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

## షేక్ సలాం సతీమణి పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు:అనంతరాజంపేట వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దివంగత షేక్ సలాం సతీమణి ఆకస్మాత్తుగా మృతిచెందగా వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి%d% నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి, వైయస్ సీనియర్ నాయకుల ముప్పాళ్ళ హేమనవర్మ, సర్పంచ్ అర్పీ రమణ,ఎంపీటీసీ బందారు మల్లికార్జున, కొర్రెడ్డి సిద్దయ్య, నాగేంద్ర వర్మ, తదితరులు పాల్గొన్నారు.







## ఇది రైతు ప్రభుత్వం

**రాజంపేట, మేజర్ న్యూస్:**రాష్ట్రంలో ఉన్నది రైతు ప్రభుత్వం అనీ, రైతే రాజుగా భావించి రైతులకు అండగా నిలిచే ప్రభుత్వమని, అన్నదాత సుఖీభవ పథకంతో వ్యవసాయానికి సాయం అందుతుందని, రైతును రాజు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం రాజంపేట మండల పరిధిలోని తాళ్లపాక గ్రామంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన కార్యక్రమంలో ఆయన రాష్ట్ర ఖాదీ కార్పొరేషన్ చైర్మన్ కేకే చౌదరి, నియోజవర్గ అబ్జర్వర్ చిట్టిబాబు త కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పెట్టె రైతుకు సాయం చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుకు అండగా నిలవాలని ఉద్దేశంతో అన్నదాత సుఖీభవ పథకం పిఎం కిసాన్ ద్వారా సంవత్సరానికి 20వేల రూపాయలు చొప్పున నేడు ఆగస్టు 2వ తేదీన మొదటి విడతగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రెండు వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 5000 రూపాయలు కలిపి సూపర్ సిక్స్ హామీ మేరకు నేడు రైతులకు ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో పెట్టుబడి సాయం కింద కూటమి ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు, అంతేగాక రైతు బాగున్నప్పుడే దేశం బాగుంటుందని, అందుకే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వచ్చే సాయం ఉపయోగించుకుని ప్రతి రైతు పంటలు పండిస్తూ దేశానికి అన్నం పెట్టాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇప్పటికే సబ్సిడీలో రైతులకు ఎరువులను,వ్యవసాయ సామాగ్రి నీ అందిస్తుందని,రైతు సోదరులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అంతేకాకుండా వైసిపి ప్రభుత్వంలో కేంద్రం ఇచ్చే 6000 తో కలిపి 13 వేల500 రూపాయలు మాత్రమే ఆనాడు ఇచ్చేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు. రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్, టిడిపి సీనియర్ నాయకులు శరత్ కుమార్ రాజు. రూరల్ టిడిపి అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు. గ్రామ అధ్యక్షుడు లక్ష్మీనరసయ్య రాజు, యూనిట్ ఇంచార్జ్ రామ గోవిందరాజు తెలుగు యువత పార్లమెంటు అధికార ప్రతినిధి పాండురాజు, సుబ్రహ్మణ్యం నాయుడు, పసుపులేటి సుబ్రహ్మణ్యం,జువ్వాజి మోహన్, నారాయణ, వంశి, నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్, జయసింహారాజు, రాజంపేట టిడిపి ఉపాధ్యక్షుడు సతీష్ రాజు. నాగేశ్వర రాజు టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలీ శివకుమార్, శంకర్ రాజు, యువ నాయకులు తేజాల ఆనంద్, పరశురాం నాయుడు, రాజంపేట మండల రెవెన్యూ మరియు మండల ప్రభుత్వ అధికారులు అగ్రికల్చర్, సచివాలయ అధికారులు పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు,





# నిజమైన బంగారు కుటుంబాలను ప్రోత్సహిద్దాం

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** శెట్టి పల్లె గ్రామం నందు పి 4 సర్వేలో నిజమైన బంగారు కుటుంబాలను గుర్తించి ప్రోత్సహిద్దామని మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. శనివారంశెట్టిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామాలలో 315 బంగారు కుటుంబాలను గుర్తించి వారిని దత్తత తీసుకొని ఆ కుటుంబాన్ని ఆర్థికంగాఆదుకొని వారికి సహాయం చేయడం చాలా గర్వించదగ్గ విషయం అన్నారు .గ్రామాలలో నిజమైన బంగారు కుటుంబాలను గుర్తించి వారికి సహాయం చేయాలని గ్రామ సభలో తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ఎన్నో పేద కుటుంబాలు బాగు పడతాయని తెలియజేశారు. ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఈరోజు శెట్టిపల్లి గ్రామంలో 1600 మంది రైతులకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం వారి ఖాతాలకు జమ కావడం సంతోషంగా ఉందన్నారు. శెట్టి పల్లె గ్రామంలోని రైతులకు ఒక కోటి రూపాయల పైన ఆర్థిక సహాయం ప్రభుత్వం అందించడం గర్వించదగ్గ విషయం అన్నారు .ప్రతి కార్యకర్త ప్రభుత్వం అందించిన మంచి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మల్లు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం 3 ఆగస్టు 2025

# అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ రైతుల ఖాతాల్లో నిధులు విడుదల

## జిల్లాలో 27.33 లక్షల రూపాయల నిధులు రైతుల ఖాతాలలో జమ - కలెక్టర్ శ్రీధర్ చామకూరి - మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** చిన్నమండెం మండలం సచివాలయం -1 నందు జరిగిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రైతులకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు విడుదల బిరైతుల సంక్షేమంలో.. మన మంచి ప్రభుత్వంబి కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ వ్యవసాయ అధికారి శివ నారాయణ ఆర్డీవో శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ అనంపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎంపీడీవో రామచంద్ర నరసింహులు కలసి టిడిపి యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొని జిల్లాలోని రైతులకు 27.33 లక్షల రూపాయల ఖాతాల్లో జమ చేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సంక్షేమంలో.. ఇది మన మంచి ప్రభుత్వమని తెలిపారు. అన్నదాత సుఖీభవ సమావేశంలో రైతులు భూ సమస్యలపై అడగడానికి ముందుకు రావడం జరిగినట్లు వారు తెలిపారు అందులో ఉండాల గ్రామం మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి భూ సమస్యలపై జరిగిన అవకతవకలపై జిల్లా కలెక్టర్‌ను అడగడంతో మండలంలో ఉన్నటువంటి సమస్యలపై పత్రాలు తీసుకుని అడగాలని డైలాగులు మాట్లాడడం సరికాదని కలెక్టర్ అన్నారు కానీ మండలాల్లో భూ సమస్యలు అక్రమ కొటేషన్లు అక్రమంగా భూమి ఆన్లైన్లో లాంటివి ఈ సర్వేలో జరిగాయని వీటిని మహిళా కార్యాలయానికి వెళితే మా పరిధిలో ఏమీ లేదని అంతా జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ఈ సమస్యకు పరిష్కారం జరుగుతుందని అధికారులు అంటున్నట్లు రైతులు తమ ఆవేదాన్ని ఆ సమావేశంలో ఇతరులతో పంచుకున్నారు సమావేశంలో నాయకులు అన్నదాత సుఖీభవ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్నటువంటి సూపర్ సిక్స్ మరియు అభివృద్ధి పై రైతులకు అధికారులకు సమావేశానికి వచ్చినటువంటి వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు అధికారులు సచివాలయ సిబ్బంది చిన్నమండెం మండల టిడిపి నాయకులు రైతు సోదరులు, మహిళలు భారీగా పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉచిత శిక్షణ,సర్టిఫికెట్ అందజేత



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య పిజీ కాలేజ్ ఆఫ్ కంప్యూటర్ స్టడీస్ రాజంపేట నందు జులై 21వ తేది నుండి ఆగస్టు 2 వరకు అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు సీజీర్ జ్ఞానామృతధార స్కీం ద్వారా అడ్వాన్స్ ఏఐ ప్రోగ్రామ్మింగ్ టూల్స్ అనే సర్టిఫికెటర్ కోర్సును అన్నమాచార్య పిజి కళాశాల ప్రిన్సిపాల్ డా. డిజె సమాతా నాయుడు ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ సర్టిఫికెట్ ను అందించారు. ఈ కోర్స్ ద్వారా ఏఐ రంగంలోని ఆధునిక పరిజ్ఞానం మరియు మెళుకువలు గుర్చి నేర్చుకున్నాము అని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈకోర్సునందు బెస్ట్ పెర్ఫాన్స్ అవార్డ్‌లో భాగంగా రాజంపేట ప్రభుత్వ డిగ్రీ విద్యర్థి షేక్ అస్మాత్ ప్రధమ బహుమతిని, వైష్ణవి డిగ్రీ కళాశాల విద్యర్థిని షేక్ ఆశ్రీయ యమ్.వెంకట సుధీర్ తృతియ బహుమతిని అందుకున్నారు. అన్నమాచార్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా.చొప్పాగంగిరెడ్డి,వైస్‌ఛాన్సలర్ డా. ఈ. సాయి బాబా రెడ్డి , రిజిస్టర్ డా. యన్.మల్లికార్జున రావు ఏఈటీ వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి , యమ్ బిఏ డిపార్ట్మెంట్ విభాగధిపతి డా. టి. నవనీత, ఏంసీ ఏ డిపార్ట్మెంట్ విభాగధిపతి డా. సి.మధన కుమార్ రెడ్డి, ప్రోగ్రాం ట్రైనర్ బి. సుజిత్ కుమార్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ డా. సి. శివ కృష్ణయ్య,ఎస్. పార్థసారథితదితరులు ఈ కార్యక్రమం పై హర్షం వ్యక్తం చేసి భవిష్యత్ లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చెయ్యలి అని ప్రోత్సహించారు.



# అన్నదాతల కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు



**వీరబల్లి,మేజర్ న్యూస్ :** అన్నదాతల కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మండల టిడిపి అధ్యక్షులు ఎం భాను గోపాల్ రాజు పేర్కొన్నారు. బాబు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా శనివారం ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకానికి శ్రీకారం చుట్టడం జరిగింది. అర్హులైన ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలను అందించాలని, మొదటి విడతగా 7000 రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం జరిగింది. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో ని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో ఈ కార్యక్రమం పై సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. వీరబల్లి మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో రైతులతో కలిసి పి యం నరేంద్ర మోడీ గారు ,సీఎంచంద్రబాబుప్రసంగాలను స్క్రీన్ పై వీక్షించడం జరిగింది. అలాగే రైతులతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు ఎం .భాను గోపాల్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కేవలం రైతులకు 13500 మాత్రమే చెల్లించడం జరిగిందన్నారు. సబ్సిడీపై రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ లను ఇవ్వకుండా వైసిపి ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురిచేసారన్నారు. అంతేగాక మూడు సంవత్సరాల పాటు కనీసం రైతుల బీమాకు సంబంధించి కేంద్రానికి రాష్ట్ర వాటా చెల్లించక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు రెడ్డి, ధర్మారెడ్డి, మల్లయ్య యాదవ్, ఈశ్వర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ మల్లికార్జున యాదవ్ ,మైనార్టీ నాయకులు చాంద్ బాషా, బిజెపి నాయకులు నరేంద్ర ,బిసి నాయకులు చలపతి, భాస్కర్ ,విజయ్, జనమేజయుడు, పవన్ కళ్యాణ్, రమణ,రామ్మోహనవివిధశాఖల అధికారులు ,ఉద్యోగులు పాల్గొన్నారు.



# జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో రాజంపేట ఎమ్మెల్యే జోరుగా ప్రచారం



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలకు సంబంధించి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇరగంరెడ్డి సుబ్బారెడ్డిని గెలిపించి ఒంటిమిట్ట మండలంలో వైసీపీ పేరుతో ఉన్న చరిత్ర ను తిరగ రాయాలని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కొండమచు పల్లి, చెర్లోపల్లి, నడింపల్లి గ్రామాల్లో ఉపఎన్నికలకు ఇరగంరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ఎమ్మెల్యే ఆకేపాటి సంఘీభావం తెలుపుతూ జడ్పిటిసి అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో. మాజీ గిడ్డంగుల శాఖ డైరెక్టర్. వేణుగోపాల్ రెడ్డి వైసిపి ఒంటిమిట్టమండల అధ్యక్షుడు. ట కోలి. శివారెడ్డి. ఒంటిమిట్ట వైసిపి సీనియర్ నాయకుడు మేకపాటి నందకిషోర్ రెడ్డి. నడింపల్లి సర్పంచ్ నరసింహారెడ్డి. కొండ మాచపల్లి సర్పంచ్ శివ నారాయణ. ఓబుల్ రెడ్డి. చెర్లోపల్లి సుబ్బారెడ్డి. ఒంటిమిట్టమాజీ ముస్లిం మైనార్టీ నాయకుడు. సయ్యద్ జాకీర.మదన. మాధవరం సర్పంచ్ చంద్ర. కొత్త మాధవరం మాజీ సర్పంచ్ కర్ణ. వైసిపి సీనియర్ నాయకుడు లంక రామిరెడ్డి. సాలబాదు మాజీ సర్పంచ్ గంగిరెడ్డి. వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యల్లటూరు శ్రీ నివాస రాజుకి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానం



**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం, రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) నందు రాజంపేట మండలం "హత్యరాల గ్రామంలో" ఈనెల నాలుగవ తేదీన శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రామచంద్ర స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజుని వారి కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించి కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హత్యరాల గ్రామస్తులు కొవ్వూరు పరుశురామయ్య నాయుడు, కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, రోహిత్, శివ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మిథున్ రెడ్డి కడిగిన ముత్యం వలే బయటికొస్తారు

**కె.వి.పల్లె మేజర్‌న్యూస్ :** గర్నిమిట్ట ఎల్లమ్మ తల్లి దేవాలయంలో పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసినందుకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం గర్నిమిట్ట ఎల్లమ్మ తల్లి ఆలయంలో కేవీపల్లి మండలం వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి101టెంకాయలుకొట్టి ప్రార్థించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయ కులు మాట్లాడుతూ లిక్కర్ కేసులో రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో ఉంచడం అన్యాయమని , చంద్రబాబు నీచ బుద్ధికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. పేదల పాలట పెన్నిధి కార్యకర్తలు ఏ ఇబ్బంది వచ్చినవారికి అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించే మా మిథున్ రెడ్డి కడిగిన ముత్యం వలే జైలు నుండి బయటకు రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తువ్వపల్లె సర్పంచ్ ఆనందరెడ్డి, జిల్లా అధికారప్రతినిధిగుండ్లూరి జయరామ చంద్రయ్య, జిల్లా యూత్ కార్యదర్శి ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులుదిగవగళ్ల శ్రీనివా సుల రెడ్డి,కోర్టుసుబ్బారెడ్డి,ముసలి రవి చంద్రారెడ్డి, సి కె ఎర్రం రెడ్డి, మహేష్ రెడ్డి,డాబా బాబు, వెంకటేశ్వర్ రెడ్డి, గణపతి రెడ్డి, కొండారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మదిపట్ల కిరణ్, అమీర్ భాష, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



# కూటమిపాలనలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

రైతును రాజుగా చూడటమే ప్రభుత్వ లక్ష్యం - దాసరిపల్లి జయచంద్రా రెడ్డి



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలోని రైతులను రాజులుగా చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని తంబళ్ళపల్లె నియోజకవర్గ టిడిపి ఇంచార్జి దాసరిపల్లి జయచంద్రా రెడ్డి పేర్కొన్నారు, ప్రతి చెరువు కు హంద్రీనీవా జలాలతో ఈ ప్రాంతం సస్యశ్యామలం కావడం ఖాయమని తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం గుండ్లపల్లి ఆర్బికే ఆవరణంలో అన్నదాత సుఖీభవ సీఎం కిసాన్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జేసీఆర్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా మోసం చేసిందని మా కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకొని నేడు అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతు ఖాతాలో రెండువేలు జమ చేసినట్లు చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లో 44 867 మంది రైతులకు రూ31.40 కోట్లు తంబళ్లపల్లె మండలానికి 82 73 మంది రైతులకు రూ 5.79 కోట్లు యమ అయినట్లు చెప్పారు. తంబళ్లపల్లె అబ్జర్వర్ దినేష్ రెడ్డి మాట్లాడుతూ ఇది రైతుల ప్రభుత్వమని నేడు సాగునీటి ప్రాజెక్టులు వేగవంతం తో పాటు రైతుల ప్రకృతి వ్యవసాయం కోసం డ్రోన్ ప్రయోగంతో రైతులకు సహకరిస్తున్నట్లు చెప్పారు. తంబళ్లపల్లె పరిశీలకులు సోమశేఖర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ తోబాటు ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్ సౌకర్యం తో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసిన ఘనత కూటం ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ మాట్లాడుతూ గత వైకాపా రైతులకు కేవలం 13వేలు ఇస్తే కూటమి పాలనలో రైతులకు 20వేలు ఇచ్చి రైతు ప్రభుత్వంగా నిలిచినట్లు చెప్పారు. అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అందజేసిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులు పంట సాగులకు ఉపయోగించుకోవాలని ఎక్కడైనా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాని రైతులు వ్యవసాయాధికారులు, మన మిత్రలను సంప్రదించాలన్నారు.వచ్చే మాసంలో కౌలు రైతులకు సైతం రూ 10 వేల చొప్పున పంపిణీ జరుగుతుందన్నారు. అనంతరం నాయకులు రూ 31.40 కోట్ల చెక్కును రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏవో రమణ కుమార్, తాసిల్దార్ శ్రీనివాసులు,ఎంపీడీవో థామస్ రాజా, ఏపీఎం గంగాధర్, ,ములకలచెరువు మండల వ్యవసాయ శాఖ అధికారి స్రవంతి, ఏఈఓ సురేష్, మండల అబ్జర్వర్ రెడ్డప్ప,పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర, రాష్ట్ర టిడిపి బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు,బిసి నాయకుడు పురుషోత్తం, ఆనంద నాయుడు, తరుగు శివారెడ్డి, పార్లమెంట్ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిసోమశేఖర్,క్లస్టర్ఇంచార్జ్ కాలా నారాయణ,గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డప్ప నాయుడు, మాజీ సర్పంచ్ లక్ష్మి నారాయణ నాయుడు, రాజపేట తెలుగు యువత కార్యదర్శి మధు, పెద్ద వీరభద్ర, రామచంద్ర, జనసేన నాయకులు ఎద్దుల నరసింహులు, సిద్ధమల్ రెడ్డి మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం తాళ్లపాక గ్రామంలో అన్నదాత సుఖీభవ పి ఎం కిసాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఖాదీ కార్పొరేషన్ చైర్మన్ కె కె చౌదరి ,రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు,రాజంపేట నియోజకవర్గ పరిశీలకులు చిట్టి బాబు,టీడీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు ,ప్రభుత్ అధికారులు,రైతులు మహిళలు ,గ్రామస్తులు, మీడియా సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ సంధర్భముగా రాజంపేట పార్లమెంట్ టీడీపీ మహిళా ఉపాధ్యక్షురాలు దాసరి రాజు వాణి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైనా అన్నదాత సుఖీభవ పథకం రైతుకు పెట్టుబడి సాయం కి%శీ%ద సంవత్సరానికి 20,000 వేల రూపాయలు ఈ పథకం ద్వారా రైతుకు అందజేయడమే కుటమి ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట తప్పకుండా మొదటి విడతగా కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 5000 రూపాయలు రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తున్నందుకు రైతులందరు ఆనందం వ్యక్తం చేస్తు చంద్రబాబు కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అంతేకాకుండా ఇటువంటిమంచివ్యక్తిమన ఏపీ సీఎంగా వుండటం మన అందరి అదృష్టం అని ఆమే కొనియాడారు.

# విద్యార్థులు ర్యాగింగ్,సైబర్ నేరాలకు దూరంగా ఉండాలి

- మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర సూచనలు - ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమం





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం యాంటీ ర్యాగింగ్ సెల్ మరియు ఎన్ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ మరియు సైబర్ క్రైంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదనపల్లె డీఎస్పీ యస్.మహేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్ చట్ట రీత్యా నేరమని విద్యార్థులు ఇలాంటి చర్యల నుంచి దూరంగా ఉండాలని హెచ్చరించారు.ర్యాగింగ్ నివారిం చడంలో ప్రతి ఒక్కరీ బాధ్యత ఉండే విషయాన్ని గుర్తు చేశారు.సీఐ కళా వెంకటరమణ మాటా ్లడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపో తున్నాయని,వాటి బారిన పడకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత సమాచారం లీగ్ కాకుండా జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డిమాట్లాడుతూనేటి యువత ర్యాగింగ్ వంటి అవాంఛనీయ చర్యలు వ్యతిరేకంగా నిలబడి సాంకేతికపరిజ్ఞానాన్నిసమాజహితానికి ఉపయోగించు కోవాలన్నారు.విద్యార్థులు సమగ్ర అభివృద్ధి కోసం మా కళాశాలలో భద్రమైన స్నేహపూర్వక వాతావరణం ఏర్పాటుకి కృషి చేస్తున్నామని వెల్లడించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైనరీతిలో ఉపయోగించాలని అలాగే ఆచరణలో నైతికతనుపాటిస్తూచట్టాలపైఅవగాహన పెంచుకుంటూముందుకుసాగాలనితెలిపారు.కార్యక్రమంలో డీన్అకాడమిక్సడాక్టర్ వివిఎన్ భాస్కర్, యాంటీ ర్యాగింగ్‌సెల్‌కో-ఆర్డినేటర్‌డాక్టర్ ఎం.రోషిణి, ఎన్ఎస్ఎస్‌కో-ఆర్డినేటర్‌వై.అరుణ్‌కుమార్ రెడ్డి, విభాగాధిపతులు,అధ్యాపకులువిద్యార్థులు పాల్గొన్నారు

# సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ప్రక్షాళన చేపట్టండి

- విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించండి
- జిల్లా కలెక్టరుకి వైకాపా విద్యార్థి విభాగం వినతి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ వసతిగృహాలలోప్రక్షాళనచేపట్టాలని,విద్యార్థులకుమెరుగైన వసతులు కల్పించాలని శనివారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరికి వైఎస్సార్సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శి హేమంత్ కుమార్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు కిషోర్ రెడ్డి,జిల్లా విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీ నరేష్ కుమార్,సబ్రీష్,మహేష్ రెడ్డి,రాజేష్ తదితరులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగాహేమంత్‌కుమార్‌మాట్లాడుతూసాంఘికసంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులుదుర్భరపరిస్థితులుఎదుర్కొంటు న్నారని, వారికి వడ్డించే ఆహారంలో నాణ్యత కొరవడిందన్నారు. కొన్ని హాస్టళ్లలో అయితే పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని గొప్పలు చెబుతున్న కూటమి ప్రభుత్వం వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందని విమర్శించారు.కావున అన్నమయ్య జిల్లాతోపాటు రాష్ట్రవ్యాప్తంగాఉన్నవసతిగృహాలనుతనిఖీచేసి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశామని,అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు.

# టిడిపి కోసం సర్వం ధారపోసిన కార్యకర్తలకు అవకాశాలు కల్పించండి

- పరిశీలకులు దినేష్ రెడ్డికి పి.సురేంద్ర యాదవ్ విజ్ఞప్తి

**కురబలకోట,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కోసం సర్వం ధారపోసిన కార్యకర్తలకు అవకాశాలు కల్పించాలని తంబళ్లపల్లి నియోజకవర్గ పరిశీలకులు దినేష్ రెడ్డికి టిడిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాల కాలంలో తెలుగుదేశం పార్టీని అంటిపెట్టుకొని కష్టకాలంలో పార్టీ పూర్వ వైభవం తీసుకు రావడానికి పనిచేసి దాడులు,దౌర్జన్యాలు,అక్రమ కేసులకు ఎదురొడ్డి నాయకులు, కార్యకర్తలకు గుర్తింపునివ్వాలని కోరారు.గతంలో పనిచేసిన వారికి,గ్రామస్థాయి, మండలస్థాయి, నియోజకవర్గ కమిటీల్లో ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు.గత సంవత్సర కాలం నుండి నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ బలహీన పడిందని,పార్టీని తిరిగి బలోపేతం చేయాలని ఈసందర్భంగా ఆయనకోరారు.గ్రామస్థాయి,మండలస్థాయికమిటీల ఏర్పాటులో కార్యకర్తలను భాగస్వాములు చేయాలని,వారి అభిప్రాయాలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే కొత్తగా పార్టీలో చేరి చాలామంది హడావుడి చేస్తున్నారని,దీంతో నిజమైనకార్యకర్తలుఇబ్బందులుపడుతున్నారని పేర్కొన్నారు.దీనికి సానుకూలంగా స్పందించిన నియోజకవర్గ పరిశీలకులు అందరి సమక్షంలో కమిటీల ఏర్పాటు జరుగుతుందని,పార్టీ వర్గాలకు సమాచారాన్ని ముందుగా చేరవేసి అందరిసమక్షంలోపార్టీశ్రేణులసూచనమేరకుఆరుమండలాల మండలాధ్యక్షుల ఎన్నిక,అనుబంధ కమిటీల ఏర్పాటు జరుగుతుందని హామీ ఇచ్చారన్నారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం
3 ఆగస్టు 2025

# విశ్వం కళాశాలలో ఏఐఎంఎల్,క్లౌడ్ టెక్నాలజీపై బూట్ క్యాంప్




**కురబలకోట,మేజర్ న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్లు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు ఐబిఎం స్కిల్ బిల్డ్ మరియు ఎడ్యునేట్ ఫౌండేషన్ సంయుక్తంగా రెండు రోజుల బూట్ క్యాంపును నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ఐబీఎం స్కిల్ బిల్డ్ క్లౌడ్ ఎక్స్పర్ట్ నరేంద్ర ఏలూరి విద్యార్థులకు విలువైన ప్రాక్టికల్ నైపుణ్యాలను నేర్పించారు.ప్రస్తుత తరుణంలో ఏఐఎంఎల్ మరియు క్లౌడ్ టెక్నాలజీలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని,ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపరచుకొని వారి భవిష్యత్తును ఈ రంగాలలో నిర్మించుకోవాలని విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణారెడ్డి విద్యార్థులను కోరారు.ఈ బూట్ క్యాంప్ ద్వారా విద్యార్థులు సాఫ్ట్వేర్ డెవలప్మెంట్,డేటా సైన్స్ మరియు క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాల ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలని విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ మేనేజ్మెంట్ ఎం.ప్రభాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఎస్టి హెచ్ఓడి డాక్టర్ ఎం.అంజన్ కుమార్,ఏఐడిఎస్ హెచ్ఓడి డాక్టర్ వి.హేమశ్రీ,సైబర్ సెక్యూరిటీ హెచ్ఓడి బి.జోష్న,ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ ఎం.అంజన్ కుమార్,ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పి.విశ్వనాథ్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు ఈ కార్యక్రమం సత్ఫలితాన్నిచ్చేవిధంగా కృషి చేశారు.



# వెలుగు సంస్థలో టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్స్ పంపిణీ

### - హాజరైన టిబి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** ప్రధానమంత్రి టి.బి.ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యంగా కృషి చేస్తున్నామని మదనపల్లి టిబి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ అన్నారు.శనివారం పి.ఎమ్.టి బిఏ కార్యక్రమంలో భాగంగా వెలుగు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షతన వెలుగు స్కూల్ నందు సంస్థ సెక్రటరీ ఉదయమోహనరెడ్డి 10 మంది టిబి వ్యాధిగ్రస్తులను 6 నెలల పాటు దత్తత తీసుకొని పౌష్టికాహారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మదనపల్లి టిబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో టిబితో బాధపడే వారికి పౌష్టికాహారం అందించేందుకు మరింతమంది దాతలు ముందుకు రావాలని, ఈ రోజు వెలుగు సంస్థ ముందుకు వచ్చి 10 మంది నిర్ధారిత టిబి పేషంట్లను దత్తత తీసుకొని 6 నెలలపాటు పౌష్టికాహారం కిట్లు అందచేయడం ఎంతో సంతోషంగా ఉందని మానవత సేవ చేస్తూ కూడా టిబి పేషంట్లను అదుకోవడం ద్వారా వారికి భరోసా కల్పించి టిబి నివారణకు కృషి చేయడానికి ముందుకు వచ్చిన ఉదయ్ మోహన్ రెడ్డికి వైద్య ఆరోగ్య సంస్థ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.మరింత మంది దాతలు ముందుకు వచ్చి టిబి పేషంట్లను దత్తత తీసుకొని టిబి రహిత మదనపల్లి కొరకు కృషిచేయాలని పిలుపునిస్తూ ఇందుకు అందరూ సహకారం అందివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెలుగు స్కూల్ ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి,లీనాకుమారి,సోషయల్ వర్కర్ గీత,ఏ.ఎన్.ఎం గీతాంజలి క్షయనివారణ ఉద్యోగులు దయాలన్, ప్రభాకర్,శాంతి,వనజ కుమారి,సుశీల తరుణ్,సునీత తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకం

**నందలూరు మేజర్న్యూస్:** నందలూరు మండలం లోని నందలూరు గ్రామ పంచాయతీ లో విలేజ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ (వి ఆర్ ఓ) మండ్ల జగదీష్ (28)అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలో బంగారు పతకం సాధించడం ఎంతో గర్వకారణం అని మండల తహసిల్దార్ అమరేశ్వరి అన్నారు. జగదీష్ వీఆర్వో ఉద్యోగ భాద్యతలు నిర్వహిస్తూ అదనంగా తనకు ఇష్టం అయిన బాక్సింగ్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించి బంగారు పతకం సాధించిడం అతనిలోని క్రీడా స్ఫూర్తి అభినందనీయం అని అన్నారు. జగదీష్ ఈ విధంగా మరెన్నో పథకాలు సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మోహన కృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుశీల్ కుమార్, మండల సర్వేయర్ , వీఆర్వో లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జగదీష్ను సమ్మానిస్తున్న తహసిల్దార్

# హమాలీలు,కూలీలకు టిఎన్టియుసి అండగా ఉంటుంది

### - యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎస్.ఏ.మస్తాన్ స్పష్టం - మృతుడి సోదరుడుకి రూ.లక్షల ఆర్థికసాయం

**మదనపల్లి టౌన్ మేజర్న్యూస్ :** మదనపల్లి టొమోటో మార్కెట్ నందు జూలై 24వ తేదిన ప్రమాదవశాత్తు లారీ వెనుక వైపు పడి మరణించిన ఉత్తరప్రదేశ్కి చెందిన కార్మికుడు మోర్ సింగ్ కుటుంబానికి ఆర్థిక సాయం టిఎన్టియుసి నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఏ మస్తాన్ చేతుల మీదుగా అందజేశారు.శనివారం స్థానిక మదనపల్లె టమోటో మార్కెట్ యార్డు నందు హమాలీ వర్కర్స్ మండిల యాజమానులు,టమోటో మార్కెట్ కార్మికులు యూనియన్,లారీ వర్కర్స్ సంయుక్త



ఆధ్వర్యంలో రెండు లక్షల రూపాయల విరాళాలను సేకరించి మృతుడు సోదరుడైన మహేష్ ద్వారా మృతుడుకుటుంబానికిరెండులక్షలుఆర్థిక సహాయాన్ని అంద జేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఏ మస్తాన్ మాట్లాడుతూ లోడింగ్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు లారీ క్రిందపడిన మోర్ సింగ్ ను హుటాహుటిన హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని చెప్పారు. అనంతరంహమాలి వర్కర్స్ ఆధ్వర్యంలోనే మృతుడి భౌతికకాయాన్ని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారి స్వగ్రామానికిపంపడంజరిగిందన్నారు.వారి కుటుంబానికి అండగా నిలవడం కోసం దాతల నుంచి విరాళాలుసేకరించిఅందజేశామనిచెప్పారు. హమాలి వర్కర్స్ మార్కెట్లో లోడింగ్ మరియు అన్లోడింగ్ చేసేసమయంలోఇలాంటిసంఘటనలు పునరావృతంకాకుండాజాగ్రత్తలుతీసుకోవాలని సూచించారు.

# వైభవంగా తిరుమల రాయుని గుట్టపై శ్రావణ మాస పూజలు



**సంబేపల్లి,మేజర్న్యూస్:** మండల పరిధిలోని నారాయణ రెడ్డి గారి పల్లె గ్రామం కైలాస పురం సమీపంలో కురవై ఉన్న తిరుమలరాయిని గుట్టపై శనివారం శ్రావణమాస పూజలు వైభవంగా జరిగాయి ఉదయం ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు అభిషేకాలు చేశారు అనంతరం భక్తులు విరివిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు ఆలయం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఆలయం వద్ద భక్తులు భజనలు చేశారు.

# సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు సూపర్ హిట్

### - అన్నదాత సుఖీభవ పథకం రైతులకు భరోసా - సీఎం చంద్రబాబు చిత్రపటానికి టిడిపి నాయకులు పాలాభిషేకం

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని, అన్నదాత సుఖీభవ పథకం రైతులకు భరోసా కల్పిస్తుందని ఆ పథకం విడుదల సందర్భంగా శనివారం పెద్దమండ్యం మండల కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ ఆదేశాల మేరకు సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహకారం చేస్తామని సిఎం నారా చంద్రబాబు నాయుడు అన్నదాతలకు ఇచ్చిన హామీలో భాగంగా 46,85,838 లక్షల మంది రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద మొదటి విడత నగదు రూ.7000 చొప్పున రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు.సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజలకుఅండగానిలుస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బుక్కే మనోహర్ నాయక్,టిడిపి మండల వైస్ ప్రెసిడెంట్ నారా శ్రీనివాసులు,యూనిట్ ఇన్చార్జ్ బిక్క మధుకర్ యాదవ్,గ్రామ కమిటీ అధ్యక్షులు



రెడ్డి బాషా,బూత్ కన్వీనర్ తిమ్మయ్య,గ్రామ కమిటీ అధ్యక్షుడు మోహన్ నాయక్,టిడిపి నాయకులు రెడ్డిపీర్,గ్రామ కమిటీ అధ్యక్షుడు తులసి నాయుడు, కృష్ణా నాయక్,బాలసుబ్రమణ్యం, మండల టిడిపి నాయకులు భారీఎత్తున పాల్గొన్నారు.

# పోలీసు ఉద్యోగానికి ఎంపికైన మండల వాసి

**రాయచోటి రూరల్, మేజర్న్యూస్ :** ఇటీవల జరిగిన పోలీసు సెలక్షన్లో మండలంలోని గోపగుడిపల్లె కస్బా చెందిన కావలి అశ్విని పోలీసు ఉద్యోగానికి ఎన్నికైనట్లు బంధువులు తెలిపారు. పోలీసు సెలక్షన్లు జరిగిన పరీక్షల్లో అశ్విని బిసి (డి) వర్గానికి చెందిన ఈమె 134 మార్కులు సాధించి పోలీస్ సెలక్ట్ కావడం ఆనందంగా ఉందని తెలిపారు.



# కార్మికులు,కర్షకులు,రైతులు అండగా వైఎస్సార్సీపి

### - మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ స్పష్టం

**మదనపల్లి టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం చిత్తూరు బస్టాండు సర్కిల్ నందు ఆజాద్ ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్ పఠాన్ ఫయాజ్ ఖాన్ పుట్టినరోజును శనివారం మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ సమక్షంలో ఘనంగా జరువు కున్నారు.ఈ వేడుకకు ఆటో యూనియన్ నాయకులు,స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు,ఆటో డ్రైవర్లు నిస్సార్ అహమ్మదుకు ఆత్మీయ స్వాగతం పలికి పూలబోకే అందించి దుశ్శాలువతో సన్మానించారు. వైసిపిసమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ సమక్షంలో పఠాన్ ఫయాజ్ ఖాన్ కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు.అనంతరంనిస్సార్ అహమ్మద్ చేతుల మీదుగాపేదలకుఅన్నదానంచేశారు.ఈ కార్యక్రమంలోసూరి,మోహన,అష్రఫ్అలీ,జిలానీ బాషా,



ఖాదర్బాషా,ఎహసాన్హబీబ్,కొత్తపల్లి మహేష్బాబు, యూనస్,రెహమాన్,శారదారెడ్డి, నాగమణి, అబ్దుల్లా,పవన్,చిన్నా,ఆటోయూనియన్ నాయకులు,వైసిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లారి



**కలికిరి మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకం పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం నందు లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సహాయం కింద ఏడాదికి 20వేల రూపాయల చొప్పున కూటమి ప్రభుత్వం అందిస్తూ అన్నదాతకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని రైతు సంక్షేమమే కూటమి పార్టీ లక్ష్యమని తెలిపారు. సబ్సిడీ రూపంలో రైతులకు అందించిన పరికరాలను, ప్రకృతి వ్యవసాయం కింద రైతులు పండించిన పంటలు, పలు రకాల కూరగాయలను పరిశీలించారు. పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 2వేలు, "అన్నదాత సుఖీభవ" పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 5వేల రూపాయలు, మొదటి విడత 7వేల రూపాయలు రైతుల ఖాతాల్లోకి జమ చేయనుందని, రైతు బాగుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని సూచించారు.పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 38,490 మంది రైతులకు గాను 26.93 కోట్లు రైతులకు లబ్ధి చేకూరనున్నట్లు ఆయన తెలిపారు. ఇది తొలి విడత మాత్రమేనని ఇంకా రెండు విడతల్లో 13వేలు పడనుందని ప్రతి రైతుకు ఏడాదికి 20, 000వేల రూపాయలు వ్యవసాయానికి పెట్టుబడి సహాయం కింద ప్రభుత్వం అందజేయ నుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన్ కేంద్రం కోఆర్డినేటర్ మంజుల, సిబ్బంది, కలికిరి మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాలతి, సహకార బ్యాంక్ చైర్మన్ చంద్ర కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీకర్ రెడ్డి, పీలేరు మార్కెట్‌కమిటీచైర్మన్‌పురందరామ్మూర్తి, వాల్మీకిపురం మార్కెట్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీడైరెక్టర్లు,తాసిల్దార్ హరికుమార్, ఈవోపీఆర్డీ రియాజుద్దీన్,తదితరమండలఅధికారులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డి విడుదల కావాలని పూజలు



**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి ఎల్లమ్మ దేవస్థానం నందు మండల వైసీపీ నాయకులు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టు నుండి బయట పడాలని బెయిల్ పై విడుదల కావాలని కోరుకుంటూ పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం స్థానిక ఎల్లమ్మ తల్లి ఆలయం నందు మండల అధ్యక్షుడు చింతల రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టుల నుండి వెంటనే విడుదల కావాలని, లిక్కర్ స్కాం నందు కడిగిన ముత్యంలా బయటపడాలని సదుద్దేశంతో పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనిరాధారమైనటువంటి కేసులు బనాయించిప్రజల పక్షాన పోరాడుతున్నటువంటి వైసిపి నాయకులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా కేసులు పెట్టడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్‌చింతలరమేష్‌రెడ్డి,రాష్ట్ర వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ కార్యదర్శి వి హరి, నాయకులు గుట్టపాలెంసర్పంచ్ రెడ్డివారి వెంకటరెడ్డి, మహేందర్ రెడ్డి, మధు రెడ్డి, బాబు రెడ్డి, రత్న శేఖర్ రెడ్డి, డిజె శ్యాముల్, ఖాదర్ బాషా, విద్యార్థి విభాగం నాయకుడు మలతోటి నరేష్, పాల్గొన్నారు.

# హార్సిలీకొండపై డీఎస్పీ మహేంద్ర ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు

– నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ పర్యటక కేంద్రమైన హార్సిలీహిల్స్ కొండపైన మదనపల్లి డీఎస్పీ మహేంద్ర ఆధ్వర్యంలో శనివారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు సీఐలు,5 మంది ఎస్.ఐలు,50 మంది పోలీస్ సిబ్బందితో హార్సిహిల్స్ కొండపైన ఉన్నటువంటి హోటల్స్,లాడ్జిలు మరియు రిసార్ట్ మొదలైన వాటిని ఆకస్మిక తనిఖీ చేసి వాటి యజమానులకు రూములు అద్దెకు ఇచ్చే సమయంలో వారి నుండి తగిన గుర్తింపు పత్రాలు తీసుకొని ఇవ్వాలని సూచించారు.రికార్డులు సక్రమంగా నిర్వహించాలని,అసాంఘిక కార్యకలా పాలు నిర్వహించరాదని తెలియజేశారు.కొండపైన ఉన్న వ్యూ పాయింట్ల వద్ద జాగ్రత్తగా ఉండా లని,ఓపెన్ డ్రింకింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్,కొండపైకి వచ్చు మోటార్ సైకిల్ వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ పెట్టుకోవాలని,త్రిబుల్ రైడింగ్ చేయరాదని, వెహికల్ చెకింగ్ చేస్తూ హెల్మెట్ అవేర్నెస్ ప్రోగ్రాంనిర్వహించారు.అదేవిధంగా సరైన పత్రాలు లేని 14 వాహనాలను సీజ్ చేశారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించి, పర్యాటకులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్పి మహేంద్ర హెచ్చరించారు. హోటల్స్,లాడ్జిల నిర్వాహకులు పర్యాటకశాఖ ఆదేశానుసారం నడుచుకోవాలని సూచించారు.



# సమిష్టి కృషితో ఆర్టీసీని ప్రగతిపథంలో నడిపిద్దాం

– ఉచిత బస్సు ప్రయాణంపై అవగాహన కల్పిద్దాం – 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సమిష్టి కృషితో ఏపీ ఎస్ఆర్టీసీని ప్రగతిపథంలో నడిపిద్దామని, త్వరలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై అవగాహన కల్పిద్దామని మదనపల్లి-1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పిలుపునిచ్చారు.శనివారం స్థానిక యూనియన్ కార్యాలయం నందు మదన పల్లి -1 మరియు 2 డిపోల ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు సి.ఏ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఇందులో భాగంగా మదనపల్లి-1,2 డిపోల అభివృద్ధి చర్యలపై రెండు డిపోల అధ్యక్ష, కార్యదర్శులకు సూచించడం,బస్టాండ్ ఆవరణలో పూర్తిస్థాయిలో సిమెంట్ రోడ్డు నిర్మించడం, బస్టాండ్‌నందుఅధునాతన మరుగుదొడ్ల నిర్మాణం, మహిళా ఉద్యోగులకు ప్రత్యేక విశ్రాంతి గదుల నిర్మించడం,మదనపల్లి-1 డిపోలో ఉద్యోగులకు టాయిలెట్స్ నిర్మించడం,బస్టాండ్ ఆవ రణంలో ప్లాస్టిక్ నిషేధించాలని,ప్లాస్టిక్ రహిత బస్టాండుకు కృషి,అక్రమ బదిలీలను రద్దు చేయ దం తదితర అంశాలపై చర్చించి తీర్మానించడం జరిగింది.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ డిపోలలో నెలకొన్న సమస్యలను రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా డిపోలలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. అదే విధంగా రెండు డిపోల పరిధిలో డ్రైవర్ల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని,వాటిని తాత్కా లిక ప్రాతిపదికన భర్తీ చేయడం జరుగుతోందన్నారు. హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి రెండు సంవత్సరాలు అనుభవవంతోపాటు ఆసక్తి కలిగిన అభ్యర్థులు డిపో మేనేజర్లను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో రీజినల్ కమిటీ నాయకులు కె.ప్రకాష్,వి.ఎస్ అలీ,రెండు డిపోల అధ్యక్ష, కార్యదర్శులు మధు,ఎస్.కె హుస్సేన్, గ్యారేజీ సెక్రెటరీ హెచ్.హుసేన్ మరియు ముఖ్య నాయకులు పి.హరిబాబు,ఎం.సి శేఖర్,సూరిబాబు, మహిళా నాయకులు అలియ,శారదమ్మ పాల్గొన్నారు.

# బోయినపల్లి వద్ద లారీ ఆటో ఢీ

ఒకరు మృతి, ఆరుగురికి గాయాలు



**రాజంపేట క్రైమ్, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా బోయినపల్లి సమీపం లోఇసుకపల్లిక్రాస్‌వద్దశనివారం లారీ ఆటో ఢీ కొన్న సంఘటనలో రాజంపేట పట్టణం రాంనగర్‌లో నివాసం ఉండే నాగారం లక్ష్మీదేవి (46) మృతి ఐదుగురికి తీవ్ర గాయాలు.ఈ సంఘటనలో రాంనగర్ కు చెందిన నాగారం దివ్య, ఓబులవారిపల్లికి చెందిన తోట గగన్ ,మౌనిక, వెంకటరమణ, శేషమాంబాపురం చెందిన సాంబయ్య తీవ్రంగా గాయపడ్డారు. వీరంతా నందలూరు స్వామినాథ స్వామి దర్శనం చేసుకుని తిరిగి గృహాలకు వెళు తుండగా ప్రమాదం జరిగింది.అటుగా వెళుతున్న ఏ ఎస్ పి మనోజ్ రామ్నాథ్ హెగ్డేగాయపడ్డవారినితన వాహనంలో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.





# శనీశ్వరునికి ప్రత్యేక పూజలు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని, కడప – చెన్నై జాతీయ రహదారి పెద్దపల్లి గ్రామపంచాయతీ కనుములోపల్లె గ్రామంలో వెలిసిన శ్రీ మందగిరి శనీశ్వర స్వామికి శ్రావణ శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సుబ్రమణ్యం శర్మ మాట్లాడుతూ శ్రావణ శనివారం సందర్భంగా శనేశ్వర స్వామికి ఒంటిమిట్ట, కడప, బద్వేల్, మాధవరం సిద్దవటం దూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తైలాభిషేకం వంటి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు అని వారన్నారు శ్రావణ మాసంలో శని గ్రహ, దోషాలు ఉన్నవారు శనీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తే తొలగిపోతాయని అన్నారు

## భాకరాపేట ప్రసన్నాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో వెలసిన ప్రసన్న ఆంజనేయ స్వామి గుడిలో శనివారం శ్రావణ మాసం సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు వారు మాట్లాడుతూ భాకరాపేట ఆంజనేయస్వామి కోరినకోరికలుతీర్చేస్వామిఅని శ్రావణ మాసం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ఆకు పూజ,అర్చన, కార్యక్రమాలు నిర్వహించారని వారు తెలిపారు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు

# వర్షాల కోసం...రైతన్నల ఎదురుచూపు

■ గత యేటకన్నా 20శాతం తక్కువ కురిసిన వర్షాలు ■ ఆందోళనలో రైతన్నలు ■ వర్షాకాలానికి నెల ముందే మేలో వర్షాలు



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** ప్రతీయేటా వీరబల్లి మండలంలో వర్షాకాలం ఆరంభమైన తర్వాత జూన్, జులై మాసాల్లో వర్షాలు కురుస్తుండేవి. కానీ ఈ యేటా అనుకోకుండా వరి కోతల కన్న ముందే మే మాసంలో భారీ వర్షాలు కురువడంతో వరి రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మేలో కురిసిన వర్షం జూన్ మాసంలో కురువకపోవడం గమనార్హం. జూన్ మాసంలో వర్షాలు కురువకపోవడంతో రైతన్నలు వ్యయప్రయాసాలకు గురయ్యారు. ఈ యేటా మొదటి నుంచి అనుకున్న స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ఇప్పుడిప్పుడే అడపాదడపా కురిసిన వర్షాలతో వేసిన విత్తనం పంటలు ఇటీవల వేసిన నాట్లు ఎండిపోయే స్థితిలో ఉండడంతో వర్షాల కోసం రైతన్నలు వేయి కళ్లతో ఎదురుచూ స్తున్నారు. ఈ యేటా రుతుపవనాలు ముందుగానే ప్రవేశించడంతో వర్షాలు కురుస్తాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు, కానీ అనుకున్న స్థాయిలో వర్షాలు కురువకపోవడంతో రైతన్నలు ఆందోళనలో ఉన్నారు. వర్షాపాతం నమోదు కాగా 359.4 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. మొత్తం 22శాతం మాత్రమే వర్షం కురిసింది...యాసంగి పంటలు చేతికొచ్చే మే నెలలో అకాల వర్షాలు నష్టం కలిగించగా సాగు పనులు జోరం దుకునే జూన్, జులై మాసాల్లో వానలు కురువకపోవడంతో రైతులను ఆందోళనకుగురిచేశాయి.ఆశించినవర్షాలులేక వానాకాలం



సాగుకు ప్రతిబంధకంగా మారింది.

భూగర్భ జలాలతోనే వరి సాగు..ఇటీవల వర్షాల ఆధారంగా పొలా లను దుక్కి చేసుకున్న రైతులు భూగ ర్భజలాలతోనే వానాకాలం వరి సాగు చేస్తున్నారు. ఆగస్టు నెలాఖరు వరకు వరి నాట్లకు అవకాశం ఉండడంతో సాగు విస్తీర్ణం సాధారణ స్థాయికిచేఏరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో కురిసే వర్షాలు, పంటల సాగు ఆధారపడి ఉన్నా యి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న భూగర్భజలాలను పొదుపుగావినియోగించుషససకోవాలని భూగ ర్భజల వనరుల శాఖ అధికారులు సూచిస్తున్నారు.

# ఏఐతో గ్రామీణ ప్రాంతాలలో విప్లవాత్మకమైన మార్పులు

– మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీలో జాతీయ సెమినార్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం వారు ఏ.ఐ.సి.టి.ఈ వారి సహకారంతో గ్రామీణ సమాజాలు మరియు గ్రామాలకు సాధికారత కల్పించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) యొక్క పరివర్తన పాత్ర అనే అంశంపై మూడురోజులపాటు జాతీయ సెమినార్ నిర్వహించినట్లు శనివారం ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బుల్లా రాజేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్,ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,శ్రీసిటీ తిరుపతి మరియు డాక్టర్ పి.సి ప్రభు కుమార్,ప్రొఫెసర్ అండ్ హెడ్,మదర్ థెరిసా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పలమనేరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బుల్లా రాజేష్ మాట్లాడుతూ గ్రామీణ భారతదేశం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లను పరిష్కరించడంలో ఎఐ ఆధారిత ఆవిష్కరణలు కీలకమని,నిపుణులు ,పరిశోధకులు, విద్యావేత్తలు అభ్యాసకులను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ సెమినార్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. వ్యవసాయం,ఆరోగ్య సంరక్షణ,విద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి వరకు ఎఐ యొక్క ఉపయోగాలు ఎంతగానో దోహదం చేస్తాయని ఆయన చెప్పారు.ఈ మేధోపరంగా ఆకర్షణీయమైన సెమినార్ విజయవంతమైన కేస్ స్టడీస్,కొత్త సాంకేతికతలు మరియు స్థిరమైన గ్రామీణ వృద్ధిని ప్రోత్సహించే ఉత్తమ పద్ధతులపై చర్చలకు వేదికగా నిలిచిందన్నారు.అంతేకాకుండా పట్టణ-గ్రామీణ అంతరాన్ని తగ్గిస్తూ స్మార్ట్,ఎఐ ఆధారిత గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేసే వినూత్న పరిష్కారాలను ప్రేరేపించడానికి సంభాషణ మరియు సహకారాన్ని అందిస్తుందని డాక్టర్ పి.సి.ప్రభు కుమార్ తెలిపారు. ఈసెమినారులో స్మార్ట్ విలేజెస్ రూరల్ మొబిలిటీ కోసం ఎఐ పరిచయం,ఎఐ ద్వారా గ్రామీణ మొబిలిటీలో సవాళ్ల పరిష్కారం,వ్యవసాయం అధునాతన వ్యవసాయ టెక్నాలజీలలో ఎఐ,గ్రామీణ ఆరోగ్య సంరక్షణ,విద్య మరియు ప్రజా సేవలలో ఎఐ అప్లికేషన్లు,ఎఐ సిద్ధంగా ఉన్న గ్రామాలనిర్మాణం (మౌలికసదుపాయాలు, విధా నాలు మరియు నైపుణ్యాలు) స్మార్ట్ విలేజ్ అభివృద్ధిలో భవిష్యత్తు పోకడలు, ఆవిష్కరణలు మరియు స్టార్టప్‌లు వంటి ప్రధాన అంశాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ కుసుమ,కన్వీనర్ డాక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు వెన్నుముకగా కూటమి ప్రభుత్వం

ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులకు వెన్నుముకగా పనిచేస్తుందని రైల్వే కోడూర్ ఎమ్మెల్యే విప్ అరవ శ్రీధర్, కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి లు అన్నారు. శనివారం కేంద్రము ,కూటమి ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముక్కా రూపానంద్ రెడ్డి , అరవ శ్రీధర్ లు పాల్గొన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయము వద్ద రైతులతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ కూడా చైర్మన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలో భాగంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని విజయవంతంగా ఏర్పాటు చేసిందని వారు అన్నారు. అన్నదాతకు ఏటా20,000 వేల రూపాయలు ఇస్తామని మాట ఇచ్చి నేడు మొదటి విడతగా 7వేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రైతులను ఆదుకోవాలని మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ఏర్పాటు చేశారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో సుపరిపాలనకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేస్తూ ఆర్థిక లోటు ఉన్న ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి రైతులకు ఈ పథకాన్ని అందజేస్తున్నదని వారు తెలిపారు. గతంలో వైసిపి ప్రభుత్వం చెప్పింది ఒకటైతే చేసేది మరొకటి నివారుదుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అమర్నాథ్, ఎంపీడీవో సిహెచ్ నాగా ర్జున, వ్యవసాయ అధికారి, కూటమి నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మి, జయప్రకాష్ నారాయణ వర్మ, పిసిఎన్ బ్రదర్స్, తాతంశెట్టి నాగేంద్ర, సంయుక్త, రవికుమార్ రాజు, వెంకటేశ్వరరాజు, ఆస్తి చందర్ రాజు, మధుసూదన్ రాజు, జోగినేని మనీ, పోతురాజు నవీన్, సురపు రాజు పల్లి మాజీ సర్పంచ్ సుబ్బరాజు., ఎన్ఎస్ఆర్, ఓం నమశ్శివాయ శివరాజు, దాసరిరాజు సతీష్ కుమార్ రాజు తో పాటు కూటమి పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యం..

ఐసీడిఎస్ సూపర్ వైజర్ ప్రభావతమ్మ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని వేపురికోట అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు ఐసీడిఎస్ సూపర్ వైజర్ ప్రభావతమ్మ పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూతల్లిపాలవారోత్సవాలనువారంరోజుల పాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియ జేయడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశం అని బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించకూడదని సూపర్వైజర్ తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోనే తల్లియొక్క పసుపు రంగు చిక్కటి పాలు (ముర్రుపాలు) అమఅతం లాంటివని ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతిముఖ్యమైన పోషకాలు లభిస్తాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడు కూడా పోషణను ఇస్తుందన్నారు. తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో వుండవనిస్పష్టం చేశారు. మరి ముఖ్యంగా తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసారవ్యాధి వంటి ప్రమా దకరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తులు ఐసిడియస్ సూపర్వైజర్ ప్రభావతమ్మ, ఏఎన్ఎం పద్మ,పంచాయతీ సెక్రటరీ సుకన్య, స్వర్ణ,, అంగన్వాడీ కార్యకర్తలు,ఆశకార్యకర్తలు తాజన్. తాజునే, రమణమ్మ, రేణుక, పాల్గొన్నారు

# వైఎస్సార్సీపి రాష్ట ప్రచార విభాగ కార్యదర్శిగా ఆర్.సి.ఈశ్వర్ రెడ్డి

– శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు,కార్యకర్తలు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** వైఎస్సార్సీపి రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శిగా తంబళ్లపల్లి నియోజ కవర్గం, బి.కొత్తకోట మండలానికి చెందిన ఆర్.సి.ఈశ్వర్ రెడ్డి ఎంపికయ్యారు.ఈ మేరకు శనివారం పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా ఆర్.సి.ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తనను ఈ పదవికి ఎంపిక చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ పదవితో తన బాధ్యత మరింత పెరిగిందని,ఇప్పటి నుంచి నిర్విరామంగా పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని వెల్లడిం చారు.తనకు ఈ పదవి రావడానికి సహకరించిన వైఎస్ఆర్సిపి రీజనల్ కో-ఆర్డినేటర్ మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి,ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.అ నంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ నిరంతరం వైసిపి కోసం పనిచేస్తున్న ఆర్.సి ఈశ్వర్ రెడ్డికి రాష్ట్రస్థాయి పదవి అప్పగించడం శుభపరిణామమన్నారు.ఆయన ఈ పదవికి వన్నె తీసుకొస్తారని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు.

# నిరుపేద బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత

– ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి

**రాజంపేట,మేజర్‌న్యూస్:** శనివారం రాజంపేట టిడిపి పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు కస్తూరి అనూష కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 610610 రూపాయలు చెక్కును రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్‌మోహన్‌రాజుఅందివ్వడంజరిగినది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూనిరుపేదబాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిదని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

## ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ డిమాండ్

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం పాఠశాలల్లోనికి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులను మరియు తల్లిదండ్రులను తప్ప , మిగతా ఎవరిని అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఈ నిర్ణయం ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ఉందని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ అన్నారు. ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలపై , విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు బయటికి రాకుండా విద్యార్థుల నోరునొక్కే ప్రయత్నమే ఇదని తెలిపారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో విద్య వ్యాపారాన్ని అక్కడ జరిగే అనేక అన్యాయాలను విద్యార్థి సంఘాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు. ఇలాంటి ఉత్తర్వుల ద్వారా ఇక నుండి కార్పొరేట్ ప్రైవేట్ వ్యాపారం అన్యాయాలను బయటికి తీసే అవకాశం లేకుండా పోతుందని, ఈ ఉత్తర్వులు ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరించే విధంగా ఉందని తెలిపారు. పాఠశాలల్లో ప్రజాస్వామ్యహక్కులు ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల కోసమే నిత్యం పోరాడి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే విద్యార్థి సంఘాల పై ఇలాంటి అక్షర ఆకాంక్షలు విధించడంతగదన్నారు. వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం ,విద్యాశాఖ మంత్రి ,పాఠశాల విద్యాశాఖ స్పందించి ఈ ఉత్తర్వులను రద్దు చేయాలని,లేనిపక్షంలోరాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యార్థి యువజన సంఘాలతో కలిసి పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు.



# తైక్వాండో పోటీలలో విస్డం విద్యార్థుల విజయ దుందుంది

**రైల్వేకోడూరు,మేజర్‌న్యూస్:** జూలై 18 వ తేదిన విజయవాడలో జరిగిన 10 వ రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్ పోటిలలు రైల్వేకోడూరు, గాంధీ నగర్‌లో ఉంటున్న విస్డం సీబీఎస్ఈ స్కూల్ విద్యార్థులు అధ్భుత ప్రదర్శన కనబరిచారు. విస్డం సీబీఎస్ఈ పాఠశాల 10వ తరగతి విద్యార్థి నిఖిల్ బంగారు పతకం, 9వ తరగతి విద్యార్థిని సౌమ్య, కాంస్య పతకం, 8 వతరగతి విద్యార్థి మోహిత్ బంగారు పతాకం, 7వ తరగతి విద్యార్థి ఆహిల్ బంగారు పతకం, 5వతరగతి విద్యార్థి శశాంక్, 7వ తరగతి విద్యార్థి దీపక్‌లు బంగారు పతాకలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను, వ్యామను ఉపాధ్యాములను విస్డం విద్యా సంస్థల చ్మెన్ ప్రదీప్ , అడ్మిన్ డైరెక్టర్ మదన్ మెహన్ పాఠశాల విద్యార్థులను అభినందిచారు.



# టిడిపిలో ముస్లిం మహిళా యువ నాయకురాలి క్రియాశీలతకు సజీవ ఉదాహరణ

## – ముస్లిం సమాజం తరపున నామినేటెడ్ పదవికి ప్రబలమైన అభ్యర్థి సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా రాజకీయ రంగంలో ముస్లిం మహిళా నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం అరుదైన శ్రద్ధాభిమానాలను పొందుతున్నారు. సాధారణంగా ముస్లిం సమాజంలో మహిళలు రాజకీయంగా ఆరంగేట్రం చేయడమే గొప్ప విషయంగా భావించబడుతున్న తరుణంలో, మెహతాజ్ బేగం ముందుకొచ్చి, ముస్లిం సమాజానికి జరుగుతున్న అన్యాయాలను నిలదీసే స్థాయికి ఎదగడం విశేషం.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శిగా ఆమె అనేక కార్యక్రమాల్లో చురుకైన భాగస్వామిగా నిలిచారు.ఆమె పార్టీకి కఠినమైన పరిస్థితుల్లో ఉన్న సమయంలోనూ పార్టీ పట్ల తన విధేయతను నిరూపిస్తూ, అటు ప్రజల్లో ఇటు సోషల్ మీడియా వేదికలపై పార్టీకి గళంగా మారారు. ముస్లిం మహిళలకు ఆదర్శంగా నిలుస్తూ, వారి హక్కుల కోసం ప్రబలమైన గళాన్ని వినిపించిన నేతగా సయ్యద్ మెహతాజ్ బేగం గుర్తింపు పొందారు.వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ప్రభుత్వ పాలనలోని దుర్వినియోగాలను సవాల్ చేస్తూ, తనదైన శైలిలో సోషల్ మీడియాలో గళమెత్తి, ఒక్క వీడియోతో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారారు. ముస్లింల వాణిగా మారి, తెలుగుదేశం పార్టీ అండగా ఉన్నదనే భరోసాను సమాజానికి ఇచ్చారు.2024 ఎన్నికల్లో స్థానిక నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి ఆమె కృషి ప్రశంసనీయంగా ఉంది. ప్రతి వార్డు, ప్రతి బూత్ వరకు ప్రచారం చేసి, పార్టీ అభ్యర్థుల విజయానికి జనంలో నమ్మకం కలిగించారు. నియోజకవర్గంలో ముస్లిం వర్గానికి చెందిన మహిళా నాయకురాలిగా నామినేటెడ్ పదవికి అర్హత సాధించిన ఏకైక నాయుకురాలిగా ఆమె పేరును పలువురు టిడిపి సీనియర్లు ప్రశంసిస్తున్నారు. ముస్లిం వర్గాల మద్దతుతోపాటు బీసీ, కమ్మ, రెడ్డి వంటి సామాజిక వర్గాలలోనూ ఆమెను ఆదరించే వాతావరణం నెలకొన్నది.వైసీపీపాలనలోనూ,కేసులు, బెదిరింపులు వచ్చినా, ఏమాత్రం వెనుకంజ వేయకుండా పార్టీపై విశ్వాసంతో నడిచిన ఆమె, నిజమైన డేర్ అండ్ డాషింగ్ నాయకురాలు. అలాంటి ఓ యువ ముస్లిం మహిళను గుర్తించి, నామినేటెడ్ పదవిలోకి తీసుకురావడం ద్వారా తెలుగు దేశం పార్టీమహిళాసాధికారతకు,మైనారిటీల శ్రేయస్సుకు తన నిబద్ధతను నిరూపించవచ్చు. కావున, ముస్లిం సమాజం తరపున స్థానిక నియోజకవర్గ ప్రజల తరపున, సయ్యద్ మెహతాజ్ బేగం కు నామినేటెడ్ పదవిలోతగినమంచిస్థానాన్నికల్పించాలని తెలుగు దేశంపార్టీకి విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ నిర్ణయం కేవలం ఒక నాయకురాలిని ఆనే కాదు, నిత్యం పార్టీకి అహర్నిశలుశ్రమించేకార్యకర్తలకుఇచ్చేస్ఫూర్తి కానుంది.యువతకు,ముస్లింసమాజానికి, మహిళా శక్తికి ఇది నమ్మకంతో కూడిన సంకేతంగా నిలుస్తుంది.



# పింగళి వెంకయ్యకి కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘననివాళి

## – హాజరైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగం రామకృష్ణా రెడ్డి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారత జాతీయ జెండా రూపకర్త, మహా స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య 150వ జయంతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఘనంగా నిర్వహించింది.రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు నేతృత్వంలో ఈ కార్యక్రమం విజయవాడలోని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయం,ఆంధ్రరత్న భవన్ నందు శనివారం ఘనంగా జరిగింది.ఇందులో భాగంగా పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఛైర్మన్ కామన ప్రభాకరరావు,కిసాన్ కాంగ్రెస్ నేత సింగం రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.దేశ జాతిపతాక రూపకర్త అయిన వెంకయ్య త్యాగాలను యువతకు చాటి చెప్పాలని,ఈ తరానికి వారి స్ఫూర్తి అవసరమని నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు,రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగాసింగంరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకాన్ని అప్పట్లో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశాల్లో ఆమోదించడం గర్వకారణమన్నారు. భారతీయుల్లో స్వాతంత్ర సమర స్ఫూర్తిని నింపిన గొప్ప జాతీయ నాయకుడు పింగళి వెంకయ్య అని కొనియాడారు.

# బళ్ళారి రాఘవ గొప్ప కళాకారుడు, సామాజిక సేవకుడు

## నాటక రంగానికి ప్రాణం పోసిన మహానుభావుడు – బళ్లారి రాఘవ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఘన నివాళులు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం నాడు బళ్ళారి రాఘవ చిత్రపటానికి జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పూల మాల వేసి, పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గొప్ప కళాకారుడు, సమాజ సేవకుడు, బళ్ళారి రాఘవ జయంతి సందర్భంగా మన జిల్లా తరపున మరియు పోలీసు శాఖ తరపున వారికి ఘన నివాళులు అర్పించారు. బళ్ళారి రాఘవ తెలుగు నాటక రంగానికి ప్రాణం పోసిన మహానుభావుడు. ఆయన కళా జీవితం, రచనలు, నాట్య ప్రదర్శనలు నాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయి. కేవలం ఒక నాటక కళాకారుడు మాత్రమే కాదు. ఆయన కళ ద్వారా సమాజంలో నెలకొన్న దురాచారాలను ప్రశ్నించారు. సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేశారన్నారు. ఆయన ప్రదర్శనలు కేవలం వినోదం కోసం కాకుండా, ప్రజలలో ఆలోచనలను రేకెత్తించడానికి, నైతిక విలువలను పెంపొందించడానికిఉపయోగపడ్డాయన్నారు. న్యాయం, ధర్మం, మరియు మానవత్వం వంటి ఉన్నత విలువలను ఆయన తన జీవితాంతం పాటించారు. బళ్లారి రాఘవ తెలుగు కళా ప్రపంచంలో ఒక చెరగని ముద్ర వేశారన్నారు. ఆయన కృషి, త్యాగం యువ కళాకారులకు ఎంతో స్ఫూర్తిదాయకం. రాఘవ న్యాయవాద వృత్తిని కూడా చేపట్టారు. రంగస్థలం పట్ల ఆయనకు చిన్నతనం నుండే అపా రమైన నిబద్ధత ఉండేది. 12 సంవత్సరాల వయసులోనే బళ్లారిలో షేక్స్పియర్ క్లబ్ ను స్థాపించారు. అక్కడ షేక్స్పియర్ నాటకాలలో చురు కుగా పాల్గొని ప్రదర్శనలు ఇచ్చారు. ఇది నాటక కళలను ప్రోత్సహించాలనే ఆయన దార్శనికతకు నిదర్శనం. ఆయన ప్రసిద్ధ రంగస్థలంలో హరి చ్చంద్ర, పాదుకా పట్టాభిషేకం,సావిత్రి,రామరాజు, చరిత్ర వంటి ప్రభావవంతమైన నాటకాలు ఉన్నాయి. ఇవి ప్రేక్షకులను మరియు విమర్శకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా రంగస్థలంపై స్త్రీ పాత్రలను ఎల్లప్పుడూ స్త్రీలే పోషించాలని ఆయన చాలా పట్టుబట్టారు. వారి కళాత్మక విజయాలకు మించి భారత స్వాతంత్ర ఉద్యమానికి చురుకుగా సహకరించారు. సినిమా రంగంలో ఆయన ప్రవేశం కూడా విమర్శకుల ప్రశంసలు అందుకుందన్నారు. ద్రౌపది మానసంరక్షణ రైతుబిడ్డ మరియు చండిక వంటి చిత్రాలలో ఆయన ముఖ్యమైన పాత్రలు పోషించారు. 1981 వ సంవత్సరంలో ఆయన జ్ఞాపకార్థం ఒక పోస్టల్ స్టాంప్ ను కూడా విడుదల చేయడం ద్వారా ఆయన సేవలకు జాతీయ గుర్తింపు లభించింది. ఇది ఆయన జాతీయ ప్రాముఖ్యతను సూచించే అరుదైన గౌరవం కావడం విశేషం. జిల్లాలోని యువ కళాకారులందరూ బళ్లారి రాఘవని ఆదర్శంగా తీసుకొని, తెలుగు సంస్కృతిని, కళలను దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పాలనిఆశిస్తున్నానన్నారు.ఆయన జయంతి సందర్భంగా మనం ప్రతి ఒక్కరం ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఒకరికొకరు సహాయం చేసుకోవడానికి, ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి , ఏఆర్ డిఎస్పీ. యం.శ్రీని వాసులు, ఆర్ఐలు వి.జె.రామకృష్ణ, యం. పెద్దయ్య, ఇతర పోలీసు అధికారులు, డీపీఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు, హెూంగార్డులు పాల్గొన్నారు.



# రైల్వేకోడూరు తహశీల్దార్ అమర్నాథ్ ఉదార స్వభావం

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరులో ఇటీవల జరిగిన ప్రమాదంలో అమ్మ, నాన్న చనిపోయిన ఇద్దరు చిన్నారులకు తాసిల్దార్ అమర్నాథ్ అండగా నిలిచారు. అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు కట్టపై మామిడికాయల లోడ్తో వెళ్తున్న లారీ ఇటీవల బోల్తా పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో శెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన దుర్గయ్య, గంగమ్మ దంపతులు చని పోయారు. వాళ్ల ఇద్దరు కుమార్తెలు అనాథలయ్యారు. రైల్వే కోడూరు తాసిల్దార్ అమర్నాథ్ స్పందించి 4 పథకంలో భాగంగా చిన్నారులను దత్తత తీసుకున్నారు.

